# కేంద్రానికి ప్రాజెక్టుల అప్పగింత సరికాదు

- దీంతో తెలంగాణకు భారీ నష్టం
- కేసీఆర్ పథకాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం
- 13న నల్లగొండలో సభను జయప్రదం చేయాలి
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ, ఫిబ్రవరి 9 : రాష్ట్రం ఏర్పడక ముందు జరిగిన నష్టం కంటే తెలంగాణ ప్రాజెక్టులను అప్పనంగా కేంద్రానికి అప్పగించడంతో భారీ నష్టం వాటిల్లుతున్నదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నెక్కొండ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ సర్కారు ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించలేదన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది రోజుల్లోనే కేంద్రానికి కేఆర్‌ఎంబీని అప్పగించిందన్నారు. గోదావరి రివర్స్ మేనేజ్‌మెంట్‌ను అప్పగించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అప్పగింతల ప్రక్రియ పూర్తయిన వెంటనే పవర్ ప్రాజెక్టులపై హక్కులను కోల్పోతామని, తద్వారా విద్యుత్ ఉత్పత్తి లోటుతో మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవన్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై బీఆర్‌ఎస్ నిలదీయడంతోనే కాంగ్రెస్ యూటర్న్ తీసుకుందన్నారు. కేఆర్‌ఎంబీ అప్పగింతతో నర్సంపేట ప్రాంతంలో పాకాల, రంగయ్య చెరువు ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నర్సంపేట ప్రాంతం కేఆర్‌ఎంబీ పరిధిలోనిదేనని వివరించారు. కేఆర్‌ఎంబీ అప్పగింతపై బీఆర్‌ఎస్ నల్లగొండలో ఈ నెల 13న నిర్వహించనున్న సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తరలిరావాలని పెద్ది పిలుపునిచ్చారు. కేసీఆర్ సర్కారు హయాంలో నిర్మించిన సక్సెస్ ప్రాజెక్టు, ప్రభుత్వ పథకాలపై దుష్ప్రచారం చేయడమే కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, మిషన్ భగీరథపై మంత్రులకు సరైన పట్టులేదని విమర్శించారు. గాలితో గెలిసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గ్రౌండింగ్ లేదని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఎంపీపీ జాటోత్ రమేశ్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, జడ్పీటీసీ లావుడ్యా సరోజా హరికిషన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, షేక్ అబ్దుల్‌నబీ, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, గుంటుక సోమయ్య, సూరం రాజిరెడ్డి, సారంగం, ఈదునూరి యాకయ్య, వీరభద్రయ్య పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ**

నెక్కొండ/నర్సంపేటరూరల్ : నెక్కొండ రామాలయ కమిటీ మాజీ చైర్మన్ పొడిశెట్టి సత్యం తల్లి వెంకటనర్సమ్మకు పెద్ది నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే, హరిశ్చంద్‌తండాకు చెందిన సొసైటీ డైరెక్టర్ తేజావత్ గోపీనాయక్ తండ్రి అమ్రు మృతి చెందగా, బాధితును పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సూరం రాజిరెడ్డి, ఈదునూరి యాకయ్య ఉన్నారు. అలాగే, నర్సంపేట మండలం దాసరిపల్లికి చెందిన దాసరి సుదర్శన్‌రెడ్డి, కమలాపురానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రఫీ కుటుంబాన్ని పెద్ది పరామర్శించారు.

## పీవీకి భారత రత్నపై సంబురాలు

ఎల్కతుర్తి/వేలేరు/కాజీపేట, ఫిబ్రవరి 9 : పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడంపై మండలకేంద్రంలో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించారు. పీవీ దేశానికి చేసిన సేవలను గుర్తించి ప్రధాని మోదీ భారతరత్న ప్రకటించారన్నారు. నాయకులు శంకరయ్య, మధుకర్, వెంకటేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు. అలాగే, వేలేరు మండల కేంద్రంలో గ్రామస్తులు సంబురాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రధానిగా ఎదిగిన పీవీకి అత్యున్నత పురస్కారం రావడం సంతోషకరమన్నారు. కాగా, పీవీకి భారత రత్న పురస్కారాన్ని ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ కన్వీనర్, చైర్మన్ రాఘవేందర్‌రావు, నర్సింగరావు అన్నారు. కాజీపేట రైల్వే మిక్సిడ్ హై స్కూల్ ఆవరణలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో రైల్వే జేఏసీ కో కన్వీనర్లు రమేశ్, గుర్రపు సుధాకర్‌రావు, భాస్కర్, మహేశ్, వైస్ చైర్మన్లు సాయి రాజ్, సంగమయ్య, రవీందర్, తిరుపతి పాల్గొన్నారు.

## ‘విశ్వకర్మ యోజనను వినియోగించుకోవాలి’

ఖిలావరంగల్, ఫిబ్రవరి 9 : చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను వినియోగించుకోవాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య సూచించారు. పథకంపై కలెక్టరేట్‌లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, మంగలి, రజక, వడ్డెర, ఔసలి, కంసాలి, దర్జీ వంటి చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి ఈ పథకంలో ఆర్థిక సాయం అందిస్తారన్నారు. అర్హులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, డీపీవో కల్పన, డీఆర్డీవో సంపత్‌రావు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత పాల్గొన్నారు.

**అట్రాసిటీ కేసుల్లో సత్వర న్యాయం**

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. వరంగల్ డివిజన్ పరిధిలో 10, నర్సంపేటలో 3, మామునూరులో 11, వర్ధన్నపేట డివిజన్ పరిధిలో రెండు కేసులు వివిధ విచారణ దశల్లో ఉన్నాయన్నారు. సమావేశంలో గ్రేటర్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, సీపీవో జీవరత్నం, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిన్న స్వామి, యాదగిరి, మహేందర్, విజయకుమార్, భూక్యా హుస్సేన్ పాల్గొన్నారు.

## గోపాలస్వామి గుడి వద్ద అన్నదానం

అన్నదానం చేస్తున్న దొడ్డ రమేశ్‌కుమార్

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 9 : అమావాస్య సందర్భంగా వరంగల్ గోపాలస్వామి గుడి బస్టాండ్ వద్ద శుక్రవారం అన్నదానం చేశారు. ముకాంబిక సేవ దొడ్డ రమేశ్‌కుమార్-లావణ్య దంపతుల సహకారంతో వందలాది మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి సంపత్, పాలకుర్తి సతీశ్, బెజగం రజినీకాంత్, దివ్వెల పూర్ణచందర్, వాసుదేవరావు, సిద్దిరాల నాగరాజు, పబ్బా ప్రసాద్, కిశోర్, పోలా ధనుంజయ, చకిల శరత్, దివ్వెల శ్రీనివాస్, నాగరాజు, నీలా రాజన్న, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి ఒకటి నుంచి శివలింగ ప్రతిష్ఠాపన

దామెర, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలో శివాలయ పునఃప్రతిష్ఠాపనలో భాగంగా ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకొచ్చి విరాళాలు అందించాలని శివం టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి కోరారు. శుక్రవారం శివాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ ఆలయాన్ని ఆధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్చి 1 నుంచి 3వ తేదీల్లో శివలింగ ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొలుసాని అనీల్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, మేరుగు కుమార్, డీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్‌పై ఓరియంటేషన్

కరీమాబాద్, ఫిబ్రవరి 9: మార్చిలో నిర్వహించనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్‌పై టీమ్ లీడర్లకు శుక్రవారం ఉర్సులో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో వాసంతి మాట్లాడుతూ ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్‌కు 50 టీంలను నియమించామన్నారు.

## పరకాల నుంచి ప్రత్యేక బస్సులు

పరకాల, ఫిబ్రవరి 9 : మేడారం జాతరను పురస్కరించుకుని పరకాల డిపో నుంచి 262 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈ నెల 19 నుంచి 24 వరకు 3 క్యాంపుల ద్వారా ప్రజలకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, POGULA VIJAYA, W/o PARUPALLY NAGARAJU (Old Name) R/o. H.No. 11-23-1168, L.B. Nagar, Warangal Dist., T.S., Here by declare that I have Changed My Name to PARUPALLY VIJAYA, W/o PARUPALLY NAGARAJU, (New Name)
NTW-00

CHANGE OF NAME
I, BOCHU DIVYA BHARATHI (New Name), previously called SABAH SULTHANA (Old Name), R/o. H.No. 5-11-865/A, Hanuman Nagar, Pochammakunta, Hanamkonda Dist.-506001, Telangana State, India. solemnly declare

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు ‘X’ రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

E-Bike @ 7500/-
★కేవలం 7500/- రూ. బుకింగ్ అమౌంట్‌తో 10 రూ. కరెంట్‌తో 100 కి.మీ. ప్రయాణించే e-bike తీసుకోవచ్చు. పూర్తి వివరాలకు Call చేయండి. సెల్: 9908476985.
NTW-00

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

VEHICLES FOR SALE
★TS24T7904 Venkateshwarlu Bejjala APE XTRA LDX BS6 Diesel 2020, TS24T7352 Baggi Raju APE XTRA LDX BS6 Diesel 2020, TS 24 T7531 Manda Devender APE XTRA LDX BS6 Diesel 2020,
గమనిక: ప్రకటన తేది నుండి అమ్ముడు అయ్యే వరకు వర్తించును.
Auction Date: 10.2.2024, Venue: SHRIRAM AUTOMALL INDIA LTD., Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp: L.B. College, Mulugu Road, Cell: 9849981545, 9966196881.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

## విద్యుదాఘాతంతో వివాహిత మృతి

నల్లబెల్లి, ఫిబ్రవరి 9: విద్యుదాఘాతంతో వివాహిత మృతి చెందిన ఘటన మండలంలోని వేదనగర్‌లో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గోవిందాపూర్ జీపీ పరిధిలోని వేదనగర్ గ్రామానికి చెందిన బైకాని కవిత(30) ఇంట్లో చేతి పంపునకు ఎక్స్‌టెన్షన్ బాక్స్ ద్వారా చార్జింగ్ పెడుతున్నది. ఈ క్రమంలో ఆమెకు ప్రమాదవశాత్తు వైర్ తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నైనాల నగేశ్ తెలిపారు.

## మహిళ సజీవ దహనం

కమలాపూర్, ఫిబ్రవరి 9 : మండలంలోని మర్రిపెల్లిగూడెంలో శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మహిళ సజీవ దహనమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోడేటి రాజయ్య, సౌందర్య(54) దంపతులు ఇంట్లో పత్తి నిల్వ చేశారు. గీత కార్మికుడైన రాజయ్య వృత్తి రీత్యా తాటిచెట్టు ఎక్కేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇంట్లో నిల్వచేసిన పత్తికి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకున్నాయి. సౌందర్య మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా విద్యుదాఘాతంతో కింద పడిపోయింది. దీంతో మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతి చెందింది. ఇంట్లో నిల్వ చేసిన 9 క్వింటాళ్ల పత్తితో పాటు, బియ్యం దగ్ధమయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై రాజు తెలిపారు.

## నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

ఖిలావరంగల్/సుబేదారి, ఫిబ్రవరి 9: ఆర్టీఏ కార్యాలయం ఎదుట నకిలీ ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా సభ్యులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఏసీపీ మధుసూదన్, ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపారు. రాఠూర్ మోతీసింగ్, చెల్ల నర్సింహస్వామి, గొడుగు ప్రభాకర్, గొడిశాల ప్రకాశం ఆర్టీఏ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ నకిలీ సర్టిఫికెట్లు తయారు చేస్తున్నారు. వీరి నుంచి డాక్టర్ స్టాంపులు, స్టాంప్ ప్యాడ్స్, డాక్టర్లు సంతకాలు పెట్టిన సర్టిఫికెట్లు, గ్రీన్ పెన్నులు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని విచారణ కోసం మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు వెల్లడించారు. కాగా, నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న వారిని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు, ఎస్సై శరత్, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

## చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి

ఖిలావరంగల్, ఫిబ్రవరి 9: ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ హెడ్‌కానిస్టేబుల్ మృతి చెందాడు. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య కథనం ప్రకారం.. ఐనవోలుకు చెందిన వంగాల సంపత్‌కుమార్ మామునూరు 4వ బెటాలియన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఈ నెల 1న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ చెప్పారు.

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 9: ఆటో బోల్తా పడి పలువురికి గాయాలైన ఘటన మండలకేంద్రంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నెక్కొండ మండలం అప్పలరావుపేటకు చెందిన కొంపల్లి శర్మకుమార్ కుటుంబంతో కలిసి ఆటోలో మేడారం వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో చెన్నారావుపేటకు చేరుకోగానే రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న చోట ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని 108 వాహనానికి సమాచారం అందించారు. గాయపడిన వారిని నర్సంపేట ఏరియా దవాఖానకు తరలించారు.

## కెనాల్‌లో బోల్తా పడిన ఆటో

హసన్‌పర్తి: చింతగట్టు క్యాంప్‌లోని ఎస్సారెస్పీ కెనాల్‌లో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. అందులో ఉన్న ఇద్దరు యువకులు బయటకు దూకారు. కేయూ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని జేసీబీతో ట్రాలీ ఆటోను కెనాల్ నుంచి తీశారు. ప్రాణనష్టం జరుగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి : చల్లా


సమావేశంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఫిబ్రవరి 9 : కాంగ్రెస్ ప్రభుత్వ మోసకారి హామీలపై బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజల పక్షాన నిలిచి, కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. హనుమకొండలోని తన నివాసంలో నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూర్, గీసుకొండ, సంగెం మండలాల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజల పక్షాన నిలిచి తమ సత్తా ఎంటో నిరూపించాలన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులు అధైర్య పడకుండా ప్రజల్లో ఉండాలన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. కానీ, కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యేలు అహంకార పూరితి వాఖ్యలు చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బదీస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

**పీవీకి భారతరత్న రావడం హర్షణీయం..**

పీవీ నర్సింహారావుకు భారత రత్న రావడం తెలంగాణ ప్రజలు గరించాల్సిన విషయమని మాజీ ఎమ్మెల్యే అన్నారు. పీవీకి భారత రత్న ఇవ్వాలని మొదటి సారి డిమాండ్ చేసింది మాజీ సీఎం కేసీఆరేనని అన్నారు.

## వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

ఆత్మకూరు/శాయంపేట, ఫిబ్రవరి 9 : మహాలక్ష్మీ పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్లకు ప్రభుత్వం అందించే రాయితీ కోసం పకడ్బందీగా లబ్ధిదారుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూరు, కామారంలో పథకం దరఖాస్తులు, పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే వివరాలను ఆర్పీలను నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 14 వరకు ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పకగ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, కామారంలోని నర్సరీని స్థానిక అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. డీపీవో జగదీశ్వర్, మండల ప్రత్యేకాధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డీటీ సంగీత, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, మోహన్‌రావు పాల్గొన్నారు. కాగా, శాయంపేట మండలంలోని పత్తిపాక, శాయంపేట,నేరేడుపల్లి గ్రామాల్లో జరుగుతున్న వివరాల సేకరణను జిల్లా పరిశ్రమలశాఖ జీఎం, మండల స్పెషలాఫీసర్ హరిప్రసాద్ పరిశీలించారు. ఎంపీవో రంజిత్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**వరంగల్ జిల్లాలో..**

పోచమ్మమైదాన్/చెన్నారావుపేట/ఖానాపురం : మహాలక్ష్మి పథకంలో భాగంగా దరఖాస్తుదారుల సమగ్ర వివరాలను యాప్‌లో నమోదు చేయాలని గ్రేటర్ ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కొత్తవాడ, 40వ డివిజన్ ఉర్సులో ఆమె క్షేత్రస్థాయిలో పర్యటించి యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను తెలుసుకున్నారు. డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, టీఎంసీ రమేశ్, సీవో అలీ పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలకేంద్రం, ఖాదర్‌పేట, అమీనాబాద్‌లో ఎంపీవో శ్రీధర్‌రాజు దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించారు. ఖానాపురం మండలకేంద్రంలో డాటా ఎంట్రీ, నర్సరీ పనులను వరంగల్ జడ్పీ సీఈవో రాంరెడ్డి పరిశీలించారు. మహాలక్ష్మీ పథకంలో జిల్లావ్యాప్తంగా 9 వేల దరఖాస్తుల్లో తప్పులను గుర్తించామన్నారు. వాటిని సరిచేయడానికి డాటా ఎంట్రీ సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 8 వేల తప్పులను సరిచేశామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో సుమనావాణి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా రాధికాగుప్తా

వరంగల్,ఫిబ్రవరి 9 : బల్దియా ఇన్‌చార్జి కమిషనర్‌గా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా వ్యక్తిగత కారణాలపై సెలవుల్లో వెళ్లడంతో ఆమెకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు రాధికా గుప్తాకు అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్, పీఆర్‌వో ఆయూబ్ అలీ, డిప్యూటీ కమిషనర్ రవీందర్, కృష్ణారెడ్డి, ఇతర విభాగాల అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

## అనధికార నిర్మాణాల కూల్చివేతలు

వరంగల్, ఫిబ్రవరి 9: గ్రేటర్ పరిధిలో అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. శుక్రవారం అండర్ రైల్వేగేట్ ప్రాంతం 40 డివిజన్‌లోని ఉర్సు, కరీమాబాద్ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనం, పెంట్ హౌస్‌ను డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూల్చివేశారు. ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో నిర్మాణాల కూల్చివేతలు చేపట్టినట్లు సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు.

## వేతనాలు చెల్లించాలని ఆశల ధర్నా

వరంగల్,ఫిబ్రవరి 9 : రెండు నెలల పెండింగ్ గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆశ కార్యకర్తలు ధర్నా చేశారు. శుక్రవారం హనుమకొండ డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశ వర్కర్ల యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు రెండు నెలల గౌరవ వేతనాలు అందడం లేదన్నారు. సీఐటీయూ నాయకులు కాసు మాధవి, ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు రజిత, వాణిశ్రీ, రమ,పద్మ, శోభ,శ్వేత, గంగ, జమున, నవమణి పాల్గొన్నారు.

## భవనాలను పరిశీలించిన సీపీ

గీసుగొండ/సుబేదారి, ఫిబ్రవరి 9 : గీసుగొండ మండలంలోని విశ్వనాథపురం గ్రామ శివారులోని ఆఫెక్స్ కళాశాలను శుక్రవారం సీపీ అంబర్‌కిశోర్ ఝా పరిశీలించారు. కొత్తగా ఎంపికయ్యే పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ కోసం కళాశాల భవనాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అలాగే, కాజీపేట ప్రశాంత్‌నగర్‌లోని వరంగల్ కమిషనరేట్ డీసీపీ సెంట్రల్ జోన్ నూతన భవనాన్ని సీపీ పరిశీలించారు.

## వేయిస్తంభాల గుడి హుండీ లెక్కింపు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 9 : వేయిస్తంభాల గుడిలో హుండీలను శుక్రవారం లెక్కించారు. జనవరి నెల ఆదాయం హుండీల ద్వారా రూ. 4,73,419, సేవా రుసుం ద్వారా రూ.1,88,500 సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. ఆలయ పరిశీలకుడు సంజీవరెడ్డి, ఈవో వెంకటయ్య, ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, సిబ్బంది ప్రేమ్‌కుమార్, రామకృష్ణ, రజిత పాల్గొన్నారు.

## మద్దిమేడారం పనుల పరిశీలన

నల్లబెల్లి, ఫిబ్రవరి 9: మద్దిమేడారం జాతర పనులపై తహసీల్దార్ రాజేశ్ శుక్రవారం సమీక్షించారు. నాగరాజుపల్లె పరిధిలో జరుగనున్న జాతర పనులను పరిశీలించారు. శానిటేషన్ పనులకు రూ. 3 లక్షలు, తాగునీటికి రూ. 4 లక్షలు, రోడ్ల పునరుద్ధరణకు రూ. 10 లక్షలు మంజూరయ్యారు. ఈ నిధులతో చేపట్టిన పనులను తహసీల్దార్ పరిశీలించి సూచనలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆయన వెంట ఆలయ ట్రస్ట్ చైర్మన్ గాదె సుదర్శన్, ఆర్ఐ రాజేంద్రప్రసాద్, పూజారులు దురిశెట్టి సమ్మయ్య, నాగరాజు ఉన్నారు.

## ముగిసిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు


తృతీయస్థానంలో నిలిచిన వరంగల్ జట్టు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 9 : తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన అండర్-20 రెజ్లింగ్ పోటీలు ముగిశాయి. కాగా, ఈ పోటీల్లో ఛాంపియన్‌షిప్‌ను హైదరాబాద్ కైవసం చేసుకుంది. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో రన్నరప్‌గా రంగారెడ్డి, తృతీయ స్థానంలో వరంగల్ జిల్లా నిలిచింది. ఈ సందర్భంగా విజేతలకు హనుమకొండ జిల్లా క్రీడాధికారి అశోక్‌కుమార్‌నాయక్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, కోశాధికారి సుధాకర్, వివిధ జిల్లాల రెజ్లింగ్ సంఘాల బాధ్యులు జైపాల్, సాయిలు, శ్రీనివాస్, రాజేందర్, సతీశ్, రాజు, వంశీకృష్ణ విజేతలు బహుమతులు ప్రదానం చేశారు. అండర్- 20 మహిళల 50 కేజీల విభాగంలో ఆర్ శ్రీజ (వరంగల్) రజతం, 53 కేజీలలో జీ అంజలి (ములుగు), బీ ప్రణవి (భూపాలపల్లి) ఓ కావేరి (హనుమకొండ), 55 కాలేజీలో జే చిన్ని(ములుగు), 59 కేజీలో ఎస్‌కే రేహానా (భూపాలపల్లి), 62 కేజీలో ఎం రమ్య (వరంగల్), 68 కేజీలో హెచ్ అనూష (మహబూబాబాద్), డీ నేహా (హనుమకొండ) విజేతలుగా నిలిచారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కలెక్టర్ సిక్తా పట్నాయక్**

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 9 : జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంపై ఆయా పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్, సంక్షేమ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఎస్సీ, ట్రైబల్, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కస్తూర్బా బాలికల పాఠశాలల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వసతి గృహాల్లో అవాంఛనీయ ఘటనలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీనిపై సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. బాలికల పాఠశాలలు, వసతి గృహాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, బీసీ వెల్ఫేర్ డీడీ రామ్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ప్రేమకళ, మైనార్టీ వెల్ఫేర్ డీడీ శ్రీను, డీఈవో అబ్దుల్‌హై, అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్ మోహన్‌రావు, టీఎస్‌ఆర్‌డబ్ల్యూఎస్ ఆర్సీవో విద్యారాణి, ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ డీసీవో సరిత, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఆర్సీవో వెంకన్న, మైనార్టీ స్కూల్స్ ఉమ్మడి జిల్లా ఆర్‌ఎల్సీవో శ్రీనివాస్, కేజీబీవీ కోఆర్డినేటర్ సునీత, షీ టీం ఎస్సై విద్యాసాగర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కే శంకరయ్య పాల్గొన్నారు.

**కొనసాగుతున్న ఈవీఎంల తనిఖీ ప్రక్రియ**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ శుక్రవారం కొనసాగింది. గోదాం వద్ద ఈ ప్రక్రియను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అదనపు కలెక్టర్ మహేందర్ జీ, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువులోగా తనిఖీ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు బావ్‌సింగ్, నాగరాజు, జ్యోతి వరలక్ష్మి దేవి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, డీటీ రామకృష్ణ, సంతోష్, శ్యామ్, విఠలేశ్వర్ పాల్గొన్నారు.

## కార్యకర్తలకు తోడుగా ఉంటా: నన్నపునేని

శివనగర్‌లో మాట్లాడుతున్న నన్నపునేని

ఖిలావరంగల్, ఫిబ్రవరి 9: బీఆర్‌ఎస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి 36వ డివిజన్ బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పునాదులైన కార్యకర్తలను కాపాడుకునే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, సయ్యద్ మసూద్, షర్ఫోద్దీన్, మర్రి శ్రీను పాల్గొన్నారు.

## రేపు రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మాట్లాడుతున్న నాగేశ్వరరావు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 9 : తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్(టీజీటీఏ) ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఈ నెల 11న భీమారం కేఎల్‌ఎన్ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్ మహ్మద్ ఇక్బాల్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కే విక్రమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, టీజీటీఏ వ్యవస్థాపక అధ్యక్షుడు వీ లచ్చిరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. వివిధ హోదాలో రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్న సిబ్బంది నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, బాధలు, ఇతర సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

## హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌తో నిట్ ఒప్పందం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 9 : వరంగల్ నిట్ అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో సెంటర్ ఫర్ మెంటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్‌పై ‘ధ్యాన్ మహోత్సవం’ సెషన్‌ను నిర్వహించారు. నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ ఆదిత్య ఆర్య, రిటైర్డ్ డీజీపీ, యూఎస్‌ఏ ఎండీ అనంతమాధవ మోహన్ విద్యార్థులకు విశ్రాంతి, ధ్యానం, ఆరోగ్యకరమైన జీవనశైలి విధానాలను బోధించారు. అంతకుముందు హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, వరంగల్ నిట్ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ప్రొఫెసర్ అంబప్రసాద్, ప్రొఫెసర్ పీ శ్రీహరిరావు, ప్రొఫెసర్ రాజ్‌మోహన్ పాల్గొన్నారు.

## మసీద్-ఏ-నూర్ కమిటీ ఎన్నిక

రాయపర్తి, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంలోని మసీద్-ఏ-నూర్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదర్ సాహెబ్‌గా హుస్సేన్‌పాషా, నాయబ్ సదర్ సాహెబ్‌గా ఇక్బాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని సన్మానించారు.

## బాధితుడికి జడ్పీ ఫ్లోర్‌లీడర్ పరామర్శ

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 9: అనారోగ్యంతో హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న నర్సంపేట పట్టణానికి చెందిన సమ్మయ్యను వరంగల్ జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న శుక్రవారం పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆమె సూచించారు.

## మతిస్థిమితం లేని మహిళపై దాడి

కరీమాబాద్, ఫిబ్రవరి 9: ఇటీవల పిల్లల అపహరణ ఘటనపై సోషల్ మీడియాలో వస్తున్న సమాచారంతో మతిస్థిమితం లేని ఓ మహిళపై కొందరు దాడి చేశారు. కరీమాబాద్‌లోని నానమియాతోటలో ఓ మహిళ శుక్రవారం అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో స్థానికులు ఆమెను ప్రశ్నించారు. మహిళ తప్పుడు సమాచారం ఇవ్వడంతో అనుమానంతో కొట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమె కడిపికొండకు చెందిన శ్రావణిగా గుర్తించారు.

## గంజాయి సాగు చేసిన వ్యక్తి అరెస్ట్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 9 : ఇంటి ఆవరణలో గంజాయి పంట సాగు చేసిన వ్యక్తిని మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌ఆర్‌ఆర్‌తోటకు చెందిన ఎండీ జిలాని తన ఇంటి ఆవరణలో గంజాయి పంట సాగు చేశాడు. సమాచారం మేరకు ఎస్సై మునీర్ తనిఖీ చేసి 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## పెద్దకోర్పోలులో టాస్క్‌ఫోర్స్ దాడులు

నెక్కొండ, ఫిబ్రవరి 9: మండలంలోని పెద్దకోర్పోలులో బెల్టు షాపులపై టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.23,790 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ రాంబాబు, ఎస్సై శరత్ పాల్గొన్నారు.